జాతీయస్థాయి గణిత శిక్షణకు జిల్లా ఉపాధ్యాయుల ఎంపిక

సతీశ్‌రెడ్డి, కృష్ణ, గోపాలకృష్ణ

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 8 : గుజరాత్ రాష్ట్రంలోని ఐఐటీ –గాంధీనగర్‌లో ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే సెంటర్ ఫర్ క్రియేటివ్ లర్నింగ్ జాతీయస్థాయి గణిత శిక్షణా శిబిరానికి జిల్లా ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. టి. కృష్ణ (మెంట్రాజ్‌పల్లి జడ్పీహెచ్ఎస్), గోపాలకృష్ణ (జడ్పీహెచ్ఎస్ మల్కాపూర్(ఎం)), సతీశ్‌రెడ్డి (కోనాసముందర్ జడ్పీహెచ్ఎస్) ఎన్నికైనట్లు డీఈవో ఎన్‌వీ దుర్గాప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రం నుంచి 100 మంది గణిత ఉపాధ్యాయులను ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఎంపికైన గణిత ఉపాధ్యాయులను డీఈవోతోపాటు టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాంతారావు , గౌరవఅధ్యక్షుడు చంద్రశేఖర్ అభినందించారు.

అల్పాహారం పంపిణీ ప్రారంభం

రుద్రూర్/ జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 8 : రుద్రూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి, దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈవో శాంతకుమారి గురువారం ప్రారంభించారు. అల్పాహారం, రాగిజావ పంపిణీకి ముందు లయన్స్‌క్లబ్ సభ్యులు గ్లాసులను పంపిణీ చేశారు. దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ సిలిండర్‌ను అందజేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని చింతలూర్ జడ్పీహెచ్ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు చింతలూర్ మాజీ ఉపసర్పంచ్ బ్రాహ్మణ్‌పల్లి జలంధర్ ముందుకొచ్చారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. దాతను హెచ్ఎం లచ్చన్న, ఉపాధ్యాయులు అభినందించారు. పదోతరగతి విద్యార్థినులకు వార్షిక పరీక్షలు ముగిసే వరకు అల్పాహారం పంపిణీ చేసేందుకు ముందుకు రావడంపై ఉపాధ్యాయులు దాతలను అభినందించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 8 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఓ వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మహ్మద్ సయ్యద్ ఖదీర్ గురువారం తీర్పు చెప్పారు. ఫిబ్రవరి 1న నగరంలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తిని పోలీసులు గురువారం కోర్టులో హాజరుపర్చారు. సదరు వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించగా.. జిల్లా జైలుకు పంపినట్లు ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

ఎరువులు కొనుగోలు చేసే రైతులకు రశీదు ఇవ్వాలి

నందిపేట్, ఫిబ్రవరి 8: ఎరువులు కొనుగోలు చేసే రైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ పలు ఎరువుల దుకాణాల డీలర్లను ఆదేశించారు. మండలంలో గురువారం పలు ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ఎరువుల ధరల పట్టిక కనిపించేలా పెట్టుకోవాలని డీలర్లకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి జోస్న, భవాని, వ్యవసాయ విస్తరణాధికారులు విజయ్, గంగాధర్ ఉన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Abba Amrutha Rao** S/o Abba Benji, Age 51 Yrs, Occ:Business, R/o H.No. 7-36, Macharla (V) Armoor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Abba Nalla Gangu @ Abba Gangubai** W/o Abba Benjaman @ Benji. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.13, lies in Sy Nos. 712/4ఆand 712/4ఇ of Nandipet Shivar, admeasuring 200.00 Sq.Yds or 167.22 Sq.Mtrs situated at Nandipet Village & Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Nandipet, [Subject matter of the Regd Sale Deed Doct No. 13276/2005 Dt.03.12.2005).

AS BOUNDED BY:
North: 33-0" wide road, South: Plot No.6
East :Plot No.12 ,West :30'-0" wide road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to **Borrower: Bajireddy Prashanth** S/o Bajireddy Narahari, Age 38 Yrs, Occ: Business, R/o H.No. 12-18/3, Adarsh Nagar, Bheemgal Town and Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The (Eastern Side) Part of Existing RCC Roofed Residential House bearing Municipal Door No.12-18/3 constructed over the Open place lies in Sy No.1350 situated at Bheemgal Town and Mandal, Nizamabad District, within the limits of Municipality, Bheemgal under the registration of Regn.Sub Dist Bheemgal and Dist.Regn. Nizamabad (Subject matter to the Regd.Sale deed Doct No.1893/2023 Dtd.27.04.2023)
Admeasuring Total site area 1050.93 Sq.fts or 116.77 Sq. Yds or 97.67 Sq.Mtrs Out of which RCC Roofed built up area 513.26 Sq.fts
Bounded as below. (As per Regd.Document)
North: House of Reshma,South: 24'-0" wide road,East: House of Avsula Dasu,West: Remaining part of House Bajireddy Narahari

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Dharman Jagan** S/o Dharman Rajanna, Age 33 Yrs, Occ: Business, R/o H.No.5-2, Yellareddypally (V) Dharpally (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Dharman Rajanna** S/o Dharman Rajanna. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No.1 bearing Sy No.756 of Indalwai Village shivar admeasuring 121.62 Sq.Yds or 101.68 Sq.Mtrs situated at Thirmanpally Village H/o Indalwai Village, Mandal Indalwai, Dist Nizamabad within the limits of Gram Panchayat Thirmanpally Village under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Dist Regn. Nizamabad [Subject matter of the Regd. Sale Deed Doct No.6232/2017 Dt.18.10.2017].

AS BOUNDED BY: North: Houe of D.Sravan
South: Plot No.2, East : 20'-0" wide road, West :TSRTC Busstand

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:9848094409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Avoosali Narayana** S/o Dharmapuri, Age 50 Yrs, Occ:Business, R/o H.No.1-36, Talveda (V) Nandipet (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Avoosali Sujatha**. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing Open Place (Dismantled House) bearing G.P.No.1-36 (Assessment No.121) situated at Talveda Village Mandal Nandipet, Dist. Nizamabad admeasuring total area 142.00 Sq. Yds or 118.72 Sq.Mtrs within the Gram Panchayat limits of Talveda under the jurisdiction of Regn. Sub dist Armoor and Regn Dist Nizamabad [Subject matter of the Regd.Gift Settlement Deed Doct No.2557/2023 Dt.18.04.2023 SRO Armoor).

AS BOUNDED BY:
NORTH : Open Place of Gadchanda Bojanna
SOUTH : OpenPlace of T.Laxman Chary
EAST: House of Kallem Chinnaiah
WEST : G.P Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

- గ్రామ ప్రత్యేకాధికారులు
- కొనసాగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాలు

ముప్కాల్‌లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు

డిచ్‌పల్లి/ ధర్పల్లి/ ఇందల్వాయి/ మోస్రా (చందూర్)/మాక్లూర్/భీమ్‌గల్/ మోర్తాడ్/ వేల్పూర్/ ముప్కాల్, ఫిబ్రవరి 8 : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల అధికారులు అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు. పనులను అధికారులు పరిశీలించారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బీ)లో చేపట్టిన పనులను మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో గోపీబాబు పరిశీలించారు. ధర్పల్లి మండల కేంద్రంలో గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో లక్ష్మణ్ చెత్తను ట్రాక్టర్‌తో శుభ్రం చేయించారు. చెరువు కట్ట ప్రాంతంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను శుభ్రం చేయించారు.
ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లిలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో రాములునాయక్ పరిశీలించారు. మోస్రా మండలకేంద్రంలో పంచాయతీ సిబ్బందికి అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని ఎంపీవో రఫీ సూచించారు.
మాక్లూర్ మండలంలోని గొట్టుముక్కుల గ్రామంలో అధికారులు, గ్రామస్తులతో కలిసి జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. భీమ్‌గల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.
మోర్తాడ్ మండలంలో ప్రత్యేకపారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగాయి. మోర్తాడ్‌లో పైప్‌లైన్ లీకేజీలకు సిబ్బంది మరమ్మతు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల ఆవరణలను శుభ్రం చేశారు. వేల్పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని అధికారులు తెలిపారు. ముప్కాల్ మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలోని ప్రధాన రోడ్లుపై, పలు కాలనీల్లో చెత్తను తొలగించారు.

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 8 : నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) ప్రక్రియను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం పరిశీలించారు. ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల పనితీరు పరిశీలన కోసం ఈసీఐఎల్ ఇంజినీర్లు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా ఎఫ్ఎల్‌సీ పూర్తయ్యేలా చూడాలని ఎన్నికల విభాగం అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

అన్నపూర్ణేశ్వరీ దేవి ఉత్సవాలు ప్రారంభం

సిరికొండ, ఫిబ్రవరి 8 : మండలంలోని పెద్దవాల్గోట్ త్రీహిల్స్ వద్ద అన్నపూర్ణేశ్వరీ దేవి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆంజనేయస్వామి, కుమారస్వామి యజ్ఞ హోమాలు నిర్వహించారు. శుక్రవారం కుంకుమార్చన, రథోత్సవం, జాతర ఉంటుందని తెలిపారు. భక్తులకు అన్నదానం చేస్తామని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

చట్టాన్ని చేతిలోకి తీసుకునే వీడీసీలపై చర్యలు

మూడేండ్లలో 28 కేసులు, 357 మంది అరెస్టు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 8 : గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ)లు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీపీ కల్మేశ్వర్ హెచ్చరించారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని చాలా గ్రామాల్లో వీడీసీలు ఏర్పాటు చేసుకొని, వివిధ తగాదాల్లో పంచాయతీలు నిర్వహించి జరిమానాలు విధిస్తున్నాయని పేర్కొన్నారు. వారికి నచ్చిన విధంగా తీర్మానించి.. పోలీస్‌స్టేషన్, న్యాయస్థానాలను ఆశ్రయించకుండా చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామ పెద్దలు చెప్పిన విధంగా వినని వారికి జరిమానా విధించడం, గ్రామ బహిష్కరణ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో వివిధ షాపుల నిర్వహణకు వేలం వేసి, డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. మూడేండ్లలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో వీడీసీలపై కేసుల వివరాలను వెల్లడించారు. 2022లో 12 కేసులు నమోదు చేసి, 119 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. 2023లో 11 కేసులు నమోదు చేసి 163 మందిని, ఈ ఏడాది ఇప్పటివరకు (39 రోజుల వ్యవధిలో) 5 కేసులు నమోదు చేసి,75 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. వీడీసీలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను సైతం నిర్వహించినట్లు తెలిపారు. వీడీసీలతో ఇబ్బందులు ఎదుర్కొనే వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దంపతులు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులను హైదరాబాద్‌లో గురువారం కలిశారు. ఈనెల 18న హైదరాబాద్‌లో జరిగే తమ కుమారుడి వివాహ వేడుకలకు హాజరు కావాలని ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షిని కూడా కలిశారు.
– సారంగాపూర్, ఫిబ్రవరి 8

సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని, నిధులు విడుదల చేయాలని జక్రాన్‌పల్లికి చెందిన లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్ కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని హైదరాబాద్‌లో గురువారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.
– జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 8

క్రమశిక్షణే విజయానికి సోపానం

విద్యార్థులతో మాట్లాడుతున్న వ్యక్తిత్వ నిపుణుడు

సిరికొండ, ఫిబ్రవరి 8 : క్రమశిక్షణే విజయానికి సోపానం అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు లాభిశెట్టి మహేశ్ అన్నారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 'విజయీభవ' పేరుతో మోటివేషన్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లాభిశెట్టి మహేశ్, మహేందర్, వెంకటేశం అతిథులుగా హాజరై మాట్లాడారు. జీవితంలో ఆటుపోట్లు సహజమని, ప్రపంచానికి మనల్ని పరిచయం చేసేది మన చదువేనని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ సాల్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమార్కులపై చర్యలు

నవీపేట/రెంజల్, ఫిబ్రవరి 8: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై యాదగిరిగౌడ్ హెచ్చరించారు. గురువారం తెల్లవారుజామున రెంజల్ మండలం సాటాపూర్ నుంచి ఇసుకతరలిస్తున్న టిప్పర్‌ను ఫకీరాబాద్ వద్ద పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. రెంజల్ మండలం కందకుర్తి, సాటాపూర్, నీలా నుంచి రాత్రివేళలో ఇసుర రవాణా చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అన్నారు. సాటాపూర్ నుంచి రాత్రివేళలో సాటాపూర్ గ్రామానికి చెందిన అఫ్రోజ్ అనే వ్యాపారి తన టిప్పర్‌తో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఫకీరాబాద్ వద్ద పట్టుకొని తహసీల్దార్ ధన్వాల్‌కు జరిమానా నిమిత్తం అప్పగించామని ఎస్సై పేర్కొన్నారు. రెంజల్ మండల కేంద్రం గుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను గురువారం సీజ్ చేసినట్టు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. మండలంలోని తాడ్‌బిలోలి వైపు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. టిప్పర్ల యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

రేపు జిల్లా కేంద్రంలో ఉద్యోగమేళా

కంఠేశ్వర్, ఫిబ్రవరి 8: నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 10న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీమల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 18 నుంచి 30 ఏండ్ల వయస్సు గలవారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉదయం 10 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9581768413, 9948748428, 9959456793 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గత నెల 28 నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. అక్రమంగా ఇసుక, మొరం తరలించిన వారిపై దాడులు చేసి కేసులు నమోదు చేసినట్లు మైనింగ్ శాఖ ఏడీ సత్యనారాయణ తెలిపారు. ఇప్పటివరకు 156 వాహనలను తనిఖీ చేసి, సరైన పత్రాలు లేని వాహనాలకు రూ. 4,11,820 జరిమానా విధించినట్లు వెల్లడించారు. అనుమతి లేకుండా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రాంగ్‌రూట్‌లో ప్రమాదకర ప్రయాణం

బోధన్ – నిజామాబాద్ రహదారిపై బోధన్ శివారులోని నర్సాపూర్ గేట్ వద్ద స్పీడ్ బ్రేకర్‌ను అధికారులు గతంలో ఏర్పాటు చేశారు. బోధన్ వైపు నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న వాహనాలు స్పీడ్ బ్రేకర్‌ను తప్పించేదుకు రాంగ్‌రూట్‌లో వెళ్తున్నాయి. అవసరం లేని చోట డివైడర్లను వేయించారని ఆర్‌అండ్‌బీ అధికారులపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి స్పీడ్‌బ్రేకర్ తొలగించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.
– శక్కర్‌నగర్, ఫిబ్రవరి 8

ఆమె కిడ్నాపర్ కాదు

- స్పష్టం చేసిన త్రీటౌన్ ఎస్సై
- యాచకురాలిని కిడ్నాపర్ అని చితకబాదిన స్థానికులు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 8 : నగరంలోని చంద్రశేఖర్ కాలనీ బైపాస్‌రోడ్డులో గురువారం ఉదయం ఓ మహిళను కిడ్నాపర్‌గా భావించి స్థానికులు చితకబాది, పోలీసులకు అప్పగించారు. సోషల్ మీడియాలో సైతం ఈ విషయం వైరల్ కాగా.. ఇది అవాస్తవమని త్రీటౌన్ ఎస్సై ప్రవీణ్‌కుమార్ స్పష్టంచేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్బర్‌నగర్ మసీదు దగ్గర ఓ మహిళ.. బాలికకు బిస్కెట్లు ఇచ్చి కిడ్నాప్‌నకు యత్నించినట్లు స్థానికులు పట్టుకొని, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆమె వివరాలను సేకరించగా.. మోస్రా మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన నాగమ్మగా గుర్తించారు. సదరు మహిళ రెండు నెలలుగా నగరంలో భిక్షాటన చేస్తూ ఉంటున్నదని, ఆమె ఆధార్‌కార్డు, ఇతర వివరాలను తీసుకొని లక్ష్మాపూర్ సర్పంచ్ సమక్షంలో సదరు మహిళను ఆమె కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

సీపీఆర్‌పై పోలీసులకు అవగాహన

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 8 : రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో అధికారులు, సిబ్బందికి సీపీఆర్‌పై గురువారం అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి ప్రథమచికిత్సగా సీపీఆర్ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నంబర్‌ప్లేట్ లేని వాహనాలు సీజ్

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలో పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్‌ప్లేట్ లేని 9 బైక్‌లను సీజ్ చేసి, వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్‌లను బిగించిన అనంతరం వాహనాలను అప్పగించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలతో స్నాచింగ్, చోరీలు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, నంబర్‌ప్లేట్ లేకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు ఏకచక్రేశ్వరుడి జన్మదినోత్సవాలు

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వరాలయం

బోధన్, ఫిబ్రవరి 8: పుష్య మాసం బహుళ అమావాస్య రోజు శుక్రవారం పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివ మందిర జన్మదినోత్సవాలు నిర్వహించనున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ పూజలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తారు.
ప్రస్తుతం చక్రేశ్వర శివ మందిరంగా పిలుస్తున్న శివాలయం 1959 ఫిబ్రవరి 7న తవ్వకాల్లో బయటపడింది. అప్పటి నిజాం షుగర్స్ యాజమాన్యం, స్థానిక దాతల సహకారంతో ఆ పురాతన ఆలయాన్ని బాగుచేసి పూజలు ప్రారంభించారు. ప్రస్తుతం ఈ శివాలయం జిల్లాలోని ప్రముఖ శివాలయాల్లో ఒకటిగా గుర్తింపుపొందింది. ఈ శివాలయంలోని శివలింగాన్ని ఏకచక్రేశ్వరుడు, చక్రేశ్వరుడు అని పిలుస్తుంటారు. దక్షిణ దేశంలోని శివాలయాల్లోని మూల విగ్రహాల్లో అతి పెద్దవిగా పేరొందిన శివలింగాల్లో ఈ శివాలయంలోని మూల విగ్రహం ఒకటి కావడం విశేషం. 13వ శతాబ్దంలో కాకతీయ రాజుల్లో కొందరు వీరశైవాన్ని ఆదరించారని, అదే కాలంలో ఈ శివాలయం నిర్మాణం జరిగిందని చరిత్రకారుల కథనం. ఈ ఆలయం తవ్వకాల్లో వెలుగుచూసిన రోజున చక్రేశ్వరస్వామి జన్మదినంగా భక్తులు పాటిస్తూ 65 ఏండ్లుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

ఏటా జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం..

పుష్య మాసం బహుళ అమావాస్య రోజు ఏటా స్వామివారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాం. ఇదే మాదిరిగా శుక్రవారం కూడా చక్రేశ్వరస్వామి 65వ జన్మదిన వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశాం. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలి.
- బీర్కూర్ బుజ్జి, ఆలయ కమిటీ చైర్మన్

సంక్షిప్తంగా..

■ ఇందల్వాయి, ఫిబ్రవరి 8 : మండలంలోని మల్లాపూర్‌తోపాటు రాంపూర్, మిట్టాపల్లి, కమలాపూర్ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఉపసర్పంచులను రాంపూర్ సొసైటీ చైర్మన్ తారాచంద్‌నాయక్ గురువారం సన్మానించారు. సర్పంచులు లోలం సత్యనారాయణ, తేలు గణేశ్, తిరుపతి, ఉపసర్పంచులు రఘునందన్‌రావు, సొసైటీ డైరెక్టర్లు రమేశ్, గంగాధర్ పాల్గొన్నారు.

■ సుభాష్‌నగర్, ఫిబ్రవరి 8 : జిల్లాకేంద్రంలోని భవానీనగర్ తుల్జాభవానీ మాత ఆలయ ఆశ్రమ 11వ వార్షికోత్సవాన్ని ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ గురువారం తెలిపారు. 12న విగ్రహాల ఊరేగింపు 14న శివపార్వతుల కల్యాణం, పల్లకీసేవ, శివలింగ నందీశ్వర, సుబ్రహ్మణ్య నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన ఉంటుందని వివరించారు.

■ వర్ని, ఫిబ